



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 11-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8

# ప్రతి పేదవానికి ఇల్లు అందించడమే
# నా చిరకాల స్వప్నం : మంత్రి ఉత్తమ్

- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 2,160 ఇండ్లను ఒకే చోట నిర్మాణం
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- రూ . 20 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, అంగన్ వాడి భవనం, కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లు, డ్రైన్స్ , వీధి లైట్లు, పిల్లల ఆట స్థలం, షాపింగ్ కాంప్లెక్స్, ఆర్చ్ లకు శంఖుస్థాపనలు
- రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ జూలై 10 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర చరిత్రలో ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు అందిస్తున్నామని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హుజూర్నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల ప్లాట్ల మోడల్ కాలనీలో రూ. 20 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, అంగన్ వాడి భవనం, కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లు, డ్రైన్స్ , వీధి లైట్లు, పిల్లల ఆట స్థలం, షాపింగ్ కాంప్లెక్స్, ఆర్చ్ లకు శంఖుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లులో పనిచేసే వారికి ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ

మిగతా 6లో...

# పిల్లలను చిత్రహింసలకు గురిచేసిన దంపతులు అరెస్ట్




**హుజూర్‌నగర్, జూలై 10 (ప్రజా జ్యోతి):** పిల్లలను అమానుషంగా హింసించిన దంపతులను హుజూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. హుజూర్నగర్ సిఐ చరమంద రాజు తెలిపిన వివరాల ప్రకారం, గరిడేపల్లి మండలం కొత్తగూడెంకు చెందిన నకిరేకంటి రవి (46) ప్రస్తుతం ఎన్ఎస్పీ క్యాంపులో నివాసం ఉంటూ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రవికి గతంలో వివాహం కాగా, అనంతరం విడిపోయాడు. ఆ తర్వాత ఇందు అలియాస్ అఖిలను వివాహం చేసుకుని ఇద్దరు చిన్నారులతో కలిసి నివసిస్తున్నాడు. ఇందు కూలీ పనులు చేస్తోంది.దంపతులు తమ విలాసాలకు, స్వేచ్ఛకు పిల్లలు అడ్డుగా ఉన్నారనే భావనతో ఇద్దరు చిన్నారులను కర్రతో కొట్టడం, ఇనుప ఊదుడు గొట్టాన్ని వేడి చేసి శరీరంపై కాల్చడం వంటి అమానుష హింసలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో చిన్నారుల శరీరంపై తీవ్ర కాలిన గాయాలు..

మిగతా 4లో...

**హాలియా,జూలై10(ప్రజా జ్యోతి):** నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన హాలియాలో 30 పడకల ఆసుపత్రి భవనం 14 ఏళ్లుగా నిర్వీర్యంగా మారిందని సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన మౌలిక వసతులు లేక రోగులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006లో శంకుస్థాపన...

మిగతా 3లో...



# 14 ఏళ్లుగా మూలకు పడ్డ
# 30 పడకల ఆసుపత్రి

- పేదలకు వైద్యం అందక నరకయాతన
- సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

# వర్షపు నీటిని ఒడిసిపడదాం...
## నీటి ఎద్దడి అరికడదాం

- ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించాలి
- మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ రెడ్డి
- మున్సిపల్ సిబ్బందితో కలిసి జల ప్రతిజ్ఞ

**మిర్యాలగూడ, జులై 10,( ప్రజాజ్యోతి ):** వర్షపు నీటిని ఒడిసి పట్టి, భవిష్యత్తులో నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'క్యాచ్ ది రైన్' ఉద్యమంలో

మిగతా 2లో...



## మల్లేపల్లిలో శ్రీ పద్మ మెడికల్ జనరల్ స్టోర్‌ను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ





మల్లేపల్లి, జూన్10,(ప్రజాజ్యోతి):మల్లేపల్లి--నల్గొండ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ పద్మ మెడికల్ జనరల్ స్టోర్‌ను దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మందులు, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా మెడికల్ స్టోర్లు సేవలందించాలని ఆకాంక్షించారు. వ్యాపార సంస్థ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన

నూతనకల్ ...జూలై 10 (ప్రజా జ్యోతి):





జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం పై మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉపాధ్యాయులకు మండల వైద్యాధికారి డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13 న మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని, మిగిలిన పిల్లలకు 20వ తారీఖున మింగించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండలంలో మొత్తంగా1నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన వారు 4,193 మంది ఉన్నారని,1నుండి 2 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్ర 200 ఎంజి,2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు 400 ఎం జి మాత్రను నమిలి మింగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాములు నాయక్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో 9వేల కోట్లు

### ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్ ...జూలై 10 (ప్రజా జ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగానే 9 రోజుల్లో 9వేల కోట్లు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా మధిర మండలంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో 10,052 మంది రైతులకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద 12,67,43,795 రూపాయలను జమ చేసినట్లు వారు తెలిపారు. రైతులు ఈ పెట్టుబడి సాయాన్ని వ్యవసాయ అవసరాలకు వినియోగించుకొని సాగు ఖర్చులను తగ్గించుకొని అధిక దిగుబడులు,ఆదాయాన్ని పొందాలని వారు ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షాన నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్,విస్తరణ అధికారి పావని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ సమగ్ర పై అవగాహన



నాంపల్లి, జులై, 10 (ప్రజా జ్యోతి): సర్ ప్రక్రియపై మండలంలోని లింగోటం ఎంపీటీసీ పరిధిలోని చిట్టెంపాడు, వడ్డేపల్లి, లింగోటం గ్రామాలలో జరుగుతున్న ఓటర్ల సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎంపీటీసీ పరిధి ఇన్చార్జి బాషిపాక రామన్న ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఈ సందర్భంగా మాట్లాడారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనే కార్యక్రమం ప్రతి 20 ఏళ్లకు ఒకసారి జరిగే కార్యక్రమం అని, దేశంలోని అన్ని రాష్ట్రాలలో విడతలవారీగా చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందని తెలిపారు. చిట్టెంపాడు గ్రామంలో 950 ఓటర్లు ఉండగా 650 మంది తమ యనిమరేషన్ ఫామ్స్ ను తిరిగి ఇవ్వగా, వడ్డేపల్లి గ్రామంలో1237 గాను 900, అదేవిధంగా లింగోటం గ్రామంలో 1322 గాను 600 ఓటర్ల తమ ఎనిమరేషన్ ఫామ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వోలు యాదమ్మ , నవనీత, ధనమ్మ, బి ఎల్ ఎ లు ఏడుకొండలు, కాశయ్య, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో కొనసాగుతున్న కాపరుల ఉద్యమం



గరిడేపల్లి,జూలై 10(ప్రజా జ్యోతి): గొర్రెలు,మేకల పెంపకందారుల హక్కుల కోసం జరిగిన 30 ఏళ్ల ఉద్యమంలో అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కిల్ల గోపాల్ అన్నారు. జనగామ జిల్లా కడివెండి నుంచి ప్రారంభమైన “అమరవీరుల యాది లో స్ఫూర్తి యాత్ర” గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామానికి చేరుకుని, దివంగత ఉద్యమ నాయకుడు రాచమల్ల రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిల్ల గోపాల్ మాట్లాడుతూ సంఘం 30 ఏళ్ల పోరాట ఫలితంగానే గొర్రెల కాపరులకు పలు ప్రభుత్వ ఉత్తర్వులు,బీమా,వ్యాక్సినేషన్,గొర్రెల పంపిణీ వంటి ప్రయోజనా లు సాధ్యమయ్యాయని అన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను ఇంకా అమలు చేయలేదని విమర్శించారు. గొర్రెల కాపరుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని,50 ఏళ్లు దాటిన పెంపకందారులకు నెలకు రూ.7 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వర్షపు నీటిని ఒడిసిపడదాం...నీటి ఎద్దడి అరికడదాం

### ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించాలి - మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ రెడ్డి

### మున్సిపల్ సిబ్బందితో కలిసి జల ప్రతిజ్ఞ



మిర్యాలగూడ, జులై 10,( ప్రజాజ్యోతి ): వర్షపు నీటిని ఒడిసి పట్టి, భవిష్యత్తులో నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'క్యాచ్ ది రైన్' ఉద్యమంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో 'జల ప్రతిజ్ఞ' చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీజ మాట్లాడుతూ ప్రజలకు ఆదర్శంగా నిలిచేందుకు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోనే వర్షపు నీటి నిల్వ గుంతలను నిర్మించనున్నట్లు ప్రకటించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, సిమెంట్ రోడ్ల కారణంగా వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా వృధాగా పోతోందన్నారు . భవిష్యత్తులో రాబోయే నీటి ఎద్దడిని అరికట్టడానికి ప్రతి ఇంట్లోనూ వర్షపు నీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు . ఈ విషయమై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు .నీటి సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు, మన అందరి కర్తవ్యం అని అన్నారు. మిర్యాలగూడను జల సమృద్ధి గల పట్టణంగా మార్చేందుకు ప్రజాప్రతినిధులు, మీడియా మరియు పౌరులు భాగస్వాములు కావాలన్నారు . ఎక్కడ వర్షం కురిస్తే అక్కడ ఎప్పుడు కురిస్తే అప్పుడు ఆ నీటిని భూమిలోకి మళ్లించేలా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



నూతనకల్ ...జూలై 10 (ప్రజా జ్యోతి): మండల కేంద్రానికి చెందిన నకిరేకంటి లింగమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబానికి గణేష్ యూత్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంతో పాటు10 కేజీల ఆయిల్ ను ఆర్థిక సహాయంగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ కష్ట సమయంలో తోటి వారికి తోచిన విధంగా సహాయం చేయడం మా సభ్యులందరికీ తృప్తిని ఇస్తుందని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా సహాయం, సేవాభావం బలపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హాలియాలో ఎన్ఫోర్స్మెంట్ ఆకస్మిక దాడులు

**- 10 సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు సీజ్ చేసిన అధికారులు**



**హాలియా,జూలై10(ప్రజా జ్యోతి):** హాలియా పురపాలక కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాల సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను వాడుతున్న వ్యాపార సంస్థలపై అధికారులు ఉక్కు పాదం మోపారు.శుక్రవారం ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్ల పై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పెద్దవూర డిప్యూటీ తహసిల్దార్ ముక్తార్ అహమ్మద్, దేవరకొండ డిటి సయ్యద్ మూబీ మల్ల ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా కమర్షియల్ సిలిండర్లకు బదులుగా తక్కువ ధరకే లభించే గృహ వినియోగ సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను హోటల్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు రెస్టారెంట్లు యదేచ్ఛగా వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన వివిధ హోటళ్ల నుండి 10 అక్రమ గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వము పేద మధ్యతరగతి ప్రజల కోసం అందిస్తున్న సబ్సిడీ సిలిండర్లను వ్యాపారం కోసం అక్రమంగా వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.హోటల్లు రెస్టారెంట్ల నిర్వాహకులు కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వినియోగించాలని నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ దాడుల్లో స్థానిక రెవిన్యూ పౌరసరఫరాల శాఖ అధికారులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'సహకార' సంఘానికి కొత్త డైరెక్టర్ల ఎన్నిక



**భూదాన్‌పోచంపల్లి, జూలై 10 (ప్రజాజ్యోతి):** పోచంపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా, చేనేత కార్మికులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.సంఘంలో మొత్తం 644 మంది ఓటర్లు ఉండగా, వారిలో 616 మంది ఓటు వేయడంతో 95 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. పోలింగ్ ముగిసిన అనంతరం అధికారులు ఓట్ల లెక్కింపు చేపట్టారు. లెక్కింపు పూర్తయ్యాక కడవేరు చంద్రమౌళి, భారత లవ కుమార్, సూరెపల్లి శ్రీనివాస్, సీత శ్రీశైలం, గంజి బసవలింగం, కోడి బిక్షపతి, భారత వాసుదేవ్, మహేశ్వరం నాగమణి, పాలాది జ్యోతి యాదగిరి డైరెక్టర్లుగా విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.విజేతలకు చేనేత కార్మికులు అభినందనలు తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగియడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు సంఘ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ మిర్యాల గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక



**నూతనకల్ జూలై 10 (ప్రజాజ్యోతి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు నాయకపు మల్లేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మిర్యాల గ్రామ శాఖ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా కొమ్ము సురేందర్, ప్రధాన కార్యదర్శిగా ఇరుగు సుధాకర్, కోశాధికారి నాయకపు రాజు, ఉపాధ్యక్షులు ఇరుగు లింగరాజు లను,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 14 ఏళ్లుగా మూలకు పడ్డ 30 పడకల ఆసుపత్రి

**- పేదలకు వైద్యం అందక నరకయాతన- సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**



**హాలియా,జూలై10(ప్రజా జ్యోతి):** నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన హాలియాలో 30 పడకల ఆసుపత్రి భవనం 14 ఏళ్లుగా నిర్వీర్యంగా మారిందని సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన మౌలిక వసతులు లేక రోగులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006లో శంకుస్థాపన చేసి 2012 లో ప్రారంభమై తిరిగి 2023 లో ఆధునీకరణ పేరుతో పున: ప్రారంభించినా ఆసుపత్రి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారైందని మండిపడ్డారు.స్వయంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేసిన హాస్పిటల్ రూపురేఖలు మారలేదని ఆరోపించారు.చుట్టూ చెత్తా చెదారం,వాష్ రూమ్ లలో నీటి కొరత,విరిగిపోయిన మంచాలు ఆసుపత్రి దుస్థితి దారుణంగా మారిందని ధ్వజమెత్తారు.స్థానిక డాక్టర్ తన సొంత డబ్బులు రూ.2 లక్షలు ఖర్చు చేసిన వ్యవస్థలో మార్పులు రాలేదని కార్పొరేట్ వైద్యం మోయలేని పేద మధ్యతరగతి ప్రజలకు ఈ ఆసుపత్రి శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపయోగంగా ఉన్న భవనం ప్రస్తుతం ఆ సాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా డి ఎం హెచ్ ఓ అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన సిబ్బందిని వసతులను ఏర్పాటు చేసి 30 పడగల ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.పేదలకు వైద్య సేవలు త్వరగా అందించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అవుతా సైదులు,నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి,రేపల్లి వెంకటేశం, కోరే రమేష్,వెంకన్న,వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు వృధా కావు

**జిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్**



**పెన్ పహాడ్ జూలై 10 (ప్రజా జ్యోతి):** ముప్పై సంవత్సరాల గొర్రెల మేకల పెంపకం దారుల ఉద్యమ ప్రస్థానంలో అమర వీరులు చేసిన అసమాన త్యాగాలు మరవలేనివని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం కిల్లె గోపాల్ అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కడివెండి గ్రామంలోని తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్మారకస్థూపం నుండి ప్రారంభమైన అమరవీరుల యాదిలో స్ఫూర్తి యాత్ర పెన్ పహాడ్ మండలం లింగాలగ్రామంలో లోడంగి బాలస్వామి కుటుంబ సభ్యులను యాత్ర బృందం పరామర్శించింది.అనంతరం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఏర్పడి ముప్పై సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నాటి నుంచి నేటి వరకు ఉద్యమంలో పనిచేస్తూ అమరులైన కుటుంబాలను కలిసి పోరాటయోధులు చేసిన అసమాన త్యాగాలను గుర్తు చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా నలభై కుటుంబాలను కలుస్తున్నామని అన్నారు.ఈ ముప్పై ఏళ్ల ఉద్యమ నేపథ్యంలో అనేకమంది పోరాట యోధులు సంఘం కోసం, గొర్రెల మేకల పెంపకం దారుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. సంఘం ముప్పై ఏళ్ల పోరాట ఫలితంగా 559,1016 వంటి జీవోలను సాధించిన చరిత్ర జిఎంపిఎస్ కు దక్కిందన్నారు. చనిపోయిన గొర్రెల కాపరులకు ఇన్సూరెన్స్, వ్యాక్సిన్,గొర్రెల పంపిణీ,వంటి అనేక చట్టాలను సంగం పోరాడి సాధించింది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీ గొర్రెల కాపరులకు ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదన్నారు.గొర్రెల మేకల పెంపకం దారులు నిత్యం దొంగల బారినబడి ప్రాణాలు కోల్పోతూ ఆర్థికంగా నష్టపోతున్నారని కర్ణాటక తరహాలో గొర్రెల కాపర్ల రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు.యాభై సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు ఏడువేల రూపాయలు పించను ఇవ్వాలని డిమాండ్ చేశారు.గొర్రెల కాపర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమాన్ని శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర నాయకులు చల్ల మల్లయ్య, జిల్లెల్ల పెంటయ్య,జి ఎం పి ఎస్ రాష్ట్ర నాయకులు మట్టి పెళ్లి సైదులు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంజ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, గొర్రెల మేకల పెంపకం దార సంఘం గ్రామ అధ్యక్షులు లోడంగి రామస్వామి,జి ఎం పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకటనారాయణ,వార్డు సభ్యులు లోడంగి శ్రీరాములు, అబ్బు,జి ఎం పి ఎస్ నాయకులు లోడంగి సైదులు,మాజీ ఉపసర్పంచ్ రణపంగ సాలయ్య,లోడంగి బాలస్వామి కుటుంబ సభ్యులు పద్మ, కుమారుడు మధు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల ఎస్ఐగా గోపాల్ రెడ్డి బాధ్యతలు



**నేరేడుచర్ల,జూలై 10(ప్రజా జ్యోతి):** నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ నూతన సబ్ఇన్స్పెక్టర్ (ఎస్ఐ)గా చలమల్ల గోపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట పరిరక్షణ,ప్రజల భద్రతే తన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజల సమస్యలకు సత్వరమే స్పందిస్తూ, వారికి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారంతో ముందుకు సాగుతానని అన్నారు. నేరాల నియంత్రణతో పాటు చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలందిస్తామని నూతన ఎస్ఐ చలమల్ల గోపాల్ రెడ్డి తెలిపారు.

# మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**నూతనకల్, జూలై 10 (ప్రజా జ్యోతి):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను శుక్రవారం విజయవంతం చేసినట్లు పిడిఎస్యు నాయకులు వీరబోయిన గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను నాలుగు వేలకు కుదించాలనే ఆలోచనలను మానుకోవాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని,జూనియర్ కళాశాలలో మధ్యాహ్నభోజనం పథకానికి నిధులు పెంచి వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతలయూనిఫాంలు,పాఠ్యపుస్తకాలుఅందించాలన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని,ఖాళీగా ఉన్న టీచర్,ఎం ఇ ఓ,డి ఈ ఓ, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ,పీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. అద్దె భవనంలో నడుస్తున్న పాఠశాలలు,హాస్టల్, గురుకులాలకు సొంత భవనం నిర్మించాలని, విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి బడి బస్సులు నడపాలన్నారు. ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని ,ప్రతి పాఠశాలకు కరెంటు,ఇంటర్నెట్,త్రాగునీరు, వంట,మరుగుదొడ్లు సౌకర్యాన్ని కల్పించాలని,విద్య హక్కు చట్టం అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్, గణేష్, మున్నా, బన్నీ, అరుణ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**-కారుణ్య నియామక పత్రాలు అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-రెవెన్యూ శాఖలో ముగ్గురికి ఉద్యోగ అవకాశం-నియామక పత్రాలు అందుకున్న లబ్ధిదారులు**







**హుజూర్ నగర్ జూలై 10 (ప్రజా జ్యోతి):** విధి నిర్వహణలో ఉండగా మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. రెవెన్యూ శాఖలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన ముగ్గురు అభ్యర్థులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. బాధిత కుటుంబాల్లో వెలుగులు చనిపోయిన ఉద్యోగుల వారసులకు అర్హతను బట్టి జూనియర్ అసిస్టెంట్లుగా, ఆఫీస్ సబార్డినేట్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న వారికి ఈ ఉద్యోగాల ద్వారా భరోసా లభిస్తుందని ఆకాంక్షించారు. బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అభ్యర్థులకు సూచించారు. ఉద్యోగ అవకాశం కల్పించినందుకు లబ్ధిదారులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెరిక కార్పొరేషన్ చైర్మన్ గంగవరం వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు తాసిల్దార్ కవిత డిఎస్ఓ మోహన్ బాబు అగ్రికల్చర్ అధికారి నాగయ్య వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య స్థానిక ప్రజాప్రతినిధు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల స్ఫూర్తి కై యాత్ర

**-జి ఎం పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్**

**హుజూర్ నగర్ టౌన్, జూలై 10, (ప్రజా జ్యోతి ):** 30 ఏళ్ల గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఉద్యమ పోరు లో ఎంతోమంది అమర వీరులు త్యాగాలు స్మరించేందుకే ఈ స్ఫూర్తి యాత్ర నిర్వహిస్తున్నా మని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ అన్నారు. ఈ నెల 4 న జనగా మ జిల్లా కడివెండి గ్రామంలో ని తెలంగాణ సాయుధ పోరా ట తొలి అమరుడు దొడ్డి కొమ రయ్య స్మారక స్థూపం నుండి ప్రారంభమైన ఈ స్ఫూర్తి యాత్ర గురువారం రాత్రి హుజూర్ నగర్ పట్టణానికి చేరుకున్న సందర్భంగా పాత బస్టాండు దగ్గర స్థానిక సిపిఎం ప్రజా అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికి నాయ కులను పూల మాలలతో, శాలువాలతో ఘనంగా సన్మా నించారు. అనంతరం పట్ట ణంలో భారీ ప్రదర్శన నిర్వ హించారు ఈ సభలో ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నాటి నుంచి నేటి వరకు ఉద్యమం లో పనిచేస్తూ అమరులైన కుటుంబా లను కలిసి ఆ పోరాట యోధులు చేసిన అసమాన త్యాగాలను గుర్తు చేసుకుంటూ 40 కుటుంబాలను కలవడం జరుగుతుందన్నారు. గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడత రవీందర్ మాట్లాడుతూ ఈ 30 ఏళ్ల ఉద్యమ పోరాటంలో అనేక మంది సంఘం కోసం, గొర్రెల మేకల పెంపకం దారుల హక్కుల కోసం ఎన్నో రాజీ లేని ఉద్యమాలు చేశారని అన్నారు. సంఘం 3పోరాట ఫలితంగా 559,1016 వంటి జీవోలను సాధించుకున్నా మన్నారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతు న్న నేటికీ గొర్రెల కాపరులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. గొర్రెల మేకల పెంపకం దారులు నిత్యం దొంగల బారిన బడి ప్రాణా లు కోల్పోతూ ఆర్థికంగా నష్టపోతు న్నారని కర్ణాటక తరహాలో గొర్రెల కాపర్ల రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్స రాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు రూ 7వేలు పించను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెల కాపర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్య మానికి శ్రీకారం చేపడతామని హెచ్చరించారు. అనంతరం హుజూ ర్ నగర్ పట్టణంలోని సంఘం నాయకులు దివంగత పాశం నరస య్య కుటుంబ సభ్యులను పరా మర్శించి ఆయనకు నివాళు లర్పిం చారు. ఈ కార్యక్రమంలో జిఎంపి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర నాయకులు చల్ల మల్లయ్య, జిల్లెల్ల పెంటయ్య, జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, నాయకులు మట్టి పెల్లి సైదులు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు పల్లె వెంకట్ రెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టపు సైదులు, పాశం వెంకట్ నారాయణ, వీరబాబు, చిన్నం వీరమల్లు, మురళి, యోనా, జక్కుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను చిత్రహింసలకు
# గురిచేసిన దంపతులు అరెస్ట్




**హుజూర్‌నగర్, జూలై 10 (ప్రజా జ్యోతి):** పిల్లలను అమానుషంగా హింసించిన దంపతులను హుజూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. హుజూర్నగర్ సిఐ చరమంద రాజు తెలిపిన వివరాల ప్రకారం, గరిడేపల్లి మండలం కొత్తగూడెంకు చెందిన నకిరేకంటి రవి (46) ప్రస్తుతం ఎన్‌ఎస్‌పీ క్యాంపులో నివాసం ఉంటూ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రవికి గతంలో వివాహం కాగా, అనంతరం విడిపోయాడు. ఆ తర్వాత ఇందు అలియాస్ అఖిలను వివాహం చేసుకుని ఇద్దరు చిన్నారులతో కలిసి నివసిస్తున్నాడు. ఇందు కూలీ పనులు చేస్తోంది. దంపతులు తమ విలాసాలకు, స్వేచ్ఛకు పిల్లలు అడ్డుగా ఉన్నారనే భావనతో ఇద్దరు చిన్నారులను కర్రతో కొట్టడం, ఇనుప ఊదుడు గొట్టాన్ని వేడి చేసి శరీరంపై కాల్చడం వంటి అమానుష హింసలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో చిన్నారుల శరీరంపై తీవ్ర కాలిన గాయాలు కాగా, రెండేళ్ల హేమంత్ కుడిచేయి మణికట్టు విరిగింది. పిల్లల ఏడుపును గమనించిన స్థానికులు డయల్-100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అనంతరం ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందించారు. ఐసీడీఎస్ ఇన్‌చార్జి నిర్మల ఫిర్యాదు మేరకు హుజూర్‌నగర్ ఎస్‌ఐ చి. నరేశ్ కేసు నమోదు చేశారు. గాయపడిన చిన్నారులకు ఆసుపత్రిలో చికిత్స అందించి, అనంతరం వారి సంరక్షణ కోసం సూర్యాపేట చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలోని బాల రక్షక భవన్‌కు అప్పగించారు. ఈ కేసులో నిందితులైన రవి, ఇందును పోలీసులు అరెస్ట్ చేసి, పిల్లలను హింసించేందుకు ఉపయోగించిన ఇనుప ఊదుడు గొట్టం, కర్రను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించాలని తెలిపారు కార్యక్రమంలో ఎస్‌ఐ నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి

**-- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**





**మిర్యాలగూడ, జులై 10,( ప్రజాజ్యోతి ):** ఎన్నికల సంఘం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కోరారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డులకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు, పార్టీ తరఫున పనిచేస్తున్న బి ఎల్ ఏ లతో మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియలో పార్టీ నాయకులు, బి ఎల్ ఎ లు పూర్తి అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపో కుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన అభ్యంతరాలు, దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సకాలంలో సమర్పించాలని తెలిపారు. అలాగే పార్టీ నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతి వార్డులో పార్టీ శ్రేణులను చైతన్యపరిచి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, ఎండి.మగ్దుం పాషా, ఎండి.మాజీద్, గుడిసె దుర్గా ప్రసాద్, దైద సత్యం, కోల రామస్వామి,చిట్టుపోలు వెంకటేశ్వర్లు, గంగుల బిక్షం యాదవ్, సందేషి అంజన్ రాజు,తిరంశెట్టి కోటేశ్వర రావు, మర్రి అంజిబాబు, వడ్డేపల్లి శ్రీనివాస్, పెండ్యాల పద్మ, షహనాజ్ బేగం, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, గణేష్, ఎండి. షోయబ్, కోదాటి రమా, పెరుమాళ్ళ ధనమ్మ, నక్క సంధ్య, ధూళిపాల కళావతి, ఆయిల వెంకన్న, ఎస్.శ్రీనివాస్, రామవాత్ చంటి,భూక్య రాంబాబు, వెంకట రాములు,నునే రవి కుమార్, శ్రావణ్ రెడ్డి,అశోక్, అయోధ్య,ఈశ్వర్ చారి,ఎక్క మనిదీప్, వల్లపట్ల వినోద్,కిరణ్,నేరెళ్ళ రవి,నేరెళ్ళ శివ, కూరపాటి సాంబశివ రావు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గంలో వామపక్ష విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- తక్షణమే విద్య హక్కు చట్టం అమలు చేయాలని డిమాండ్**




**మిర్యాలగూడ, జులై 10,( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ బి, ఏఐఎఫ్డిఎస్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ప్రైవేట్ గవర్నమెంట్ పాఠశాలలు కళాశాలలను పూర్తిస్థాయి సంపూర్ణంగా బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐఎఫ్బి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి. పరంగి రాము, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్, ఏ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కోశాధికారి. పోతుగంటి కాశి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా యశ్వంత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4వేలకు కుదించాలనే రాష్ట్రప్రభుత్వంఆలోచనను మానుకోవాలన్నారు. విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని ఇప్పటివరకు కేటాయించకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి అలసత్వం వహించడం అనేది విద్యాశాఖను నిర్వీర్యం చేసే ఆలోచనలో భాగమే అని వారు ఆరోపించారు, తక్షణమే విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచి అక్షయపాత్ర ఇస్కాన్,మన సంస్థను కాకుండా మహిళా సంఘాలకు కేటాయించాలని కోరారు, ఖాళీగా ఉన్న టీచరు, ఎంఈఓ,డిఈఓ, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ 250 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఇపి 2020 తెలంగాణ రాష్ట్రం అమలు చేయకుండా అసెంబ్లీలో వెంటనే తీర్మానం చేయాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎప్పటినుంచి ఉన్నటువంటి డిమాండ్ ను ఇప్పుడున్న ప్రభుత్వం తక్షణమే అమలు చేసే విధంగా ఆలోచన చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని వారు కోరారు.బడ్జెట్ పాఠశాలకు ప్రభుత్వం సహకరించాలని ప్రైవేట్ పాఠశాలలను కేటగిరీలు విభజించి ఫీజులు నిర్ణయించాలని, రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ సుమారు 10,500 కోట్ల పైగా నిధులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఈ నిధులు విడుదల చేయకపోవడం వలన లక్షల మంది ప్రైవేటు డిగ్రీ పీజీ మరియు ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు చెల్లించలేని పరిస్థితిలో విద్యాసంస్థలు యాజమాన్యాలు ఉన్నాయని వాటిని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 7 8 9 తీసుకువచ్చి ఉపకార వేతనాలను పథకాన్ని ఎత్తివేయాలి అనుకుంటున్నారని దీని ఉపసంహరించికోవాలని చెప్పి ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బంద్ సంపూర్ణంగా విజయవంతమైందని భవిష్యత్తులో ఇప్పుడున్నటువంటి ఈ డిమాండ్లను నెరవేర్చని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యచరణ నిర్వహించి ముందుకు వెళ్లడంలో వెనకకు పోమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు. జగన్,లోహి,ఝాన్సీ, బన్నీ మణి, మనోహర్, ఎ ఐ ఎస్ బి పట్టణ ప్రధాన కార్యదర్శి. జాలిల్ బాబా, జిల్లా అధ్యక్షులు. నసీర్, సమీర్, ఉదయకుమార్, ప్రవీణ్, రాంబాబు, కృష్ణ, శ్రీనివాసచారి, ఏఐ ఎఫ్డిఎస్ నాయకులు. జిల్లా ప్రధాన కార్యదర్శి. వస్కుల భరత్, కిరణ్ కార్తీక్, కళ్యాణ్, ఇసాక్, గణేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు. జిల్లా యాదగిరి, రఫీ, అనిల్, అబ్దుల్ ఖాదర్, సంతోష్, అమాన్, కార్తీక్, రాకేష్, రోష, అరుణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిపై పెరిగిన విశ్వాసం
# పీఎం శ్రీ జెడ్పీ బాలుర పాఠశాలలో 150 నూతన అడ్మిషన్లు

**నాణ్యమైన బోధన, ఎస్ఎస్సీ అద్భుత ఫలితాలు, డిజిటల్--ఏఐ విద్యతో తల్లిదండ్రుల తొలి ఎంపికగా ప్రభుత్వ పాఠశాల**






**కోదాడ టౌన్, జూలై 10 ( ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందనే నమ్మకం రోజురోజుకు బలపడుతోంది. అందుకు నిదర్శనంగా కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే 150 మంది విద్యార్థులు నూతనంగా చేరడం విశేషంగా నిలిచింది. ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రుల్లో పెరిగిన విశ్వాసానికి ఈ చేరికలు అద్దం పడుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.ఈ సందర్భంగా కోదాడ మండల విద్యాధికారి (ఎంఈఓ) ఎండి. సలీం షరీఫ్ మాట్లాడుతూ, గత విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల సమిష్టి కృషి, విద్యార్థుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల అత్యుత్తమ ఫలితాలు సాధించిందన్నారు. అదే నమ్మకం ఈ ఏడాది అడ్మిషన్ల పెరుగుదలకు ప్రధాన కారణమైందని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత ప్రణాళికాబద్ధంగా పనిచేసి జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని అవకాశాలను కల్పిస్తామని స్పష్టం చేశారు. **అడ్మిషన్ల పెరుగుదలకు ప్రధాన కారణాలు** :పాఠశాలలో పటిష్టమైన బోధన--అభ్యసన ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంతో ఎస్ఎస్సీ పరీక్షల్లో విశేష ఫలితాలు నమోదయ్యాయి. ముఖ్యంగా 15 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచింది. విద్యార్థులకు డిజిటల్ తరగతులు, కంప్యూటర్ విద్యతో పాటు కృత్రిమ మేధస్సు (ఏఐ) అంశాల్లో శిక్షణ అందిస్తూ ఆధునిక విద్యను చేరువ చేస్తున్నారు.అంతేకాకుండా చదువుతో పాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాల పెంపు, నైతిక విలువల బోధన వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా గుర్తింపు పొందింది. క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం, మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ వినియోగం కూడా తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి.అలాగే ప్రభుత్వం చేపట్టిన 'బడిబాట' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను ప్రజలకు చేరవేయడంతో తల్లిదండ్రుల్లో మరింత అవగాహన పెరిగి, ప్రభుత్వ విద్యాసంస్థల వైపు మొగ్గు పెరిగిందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ, ఉపాఇధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు 150 నూతన అడ్మిషన్లు పూర్తవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలవాలని సంకల్పించారు.

# నార్కట్ పల్లి పట్టణంలో అఖిలపక్ష బంద్ విజయవంతం

**- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై నాయకుల విమర్శలు**



**నార్కట్ పల్లి, జూలై 10 ( ప్రజా జ్యోతి ):**
పట్టణంలో రోడ్ల సమస్య పరిష్కారం కోసం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైనది. అనంతరం బస్సు స్టాండ్ సమీపంలో భారీ ధర్నా నిర్వహించారు. మునుగోడు రోడ్డు నుంచి ఎస్పీఆర్ స్కూల్ వరకు, నల్గొండ రోడ్డు నుంచి అమ్మ చేతి వంట వరకు ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్‌కు పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంజాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ చిరుమర్తి యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ...మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హయాంలో రూ.16 కోట్లతో మంజూరైన రోడ్డు పనులు అప్పటి ప్రభుత్వం చేసిన స్థాయి వరకు మాత్రమే జరిగాయని, గత 31 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా పనులను నిలిపివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ....గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకే ప్రస్తుతం శిలాఫలకాలు ఆవిష్కరిస్తున్నారని, కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులు ఏవీ కనిపించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, ఎస్.ఆర్. వెంకటేశ్వర్లు, మేడబోయిన శ్రీనివాస్, నోముల నాగరాజు, పెండ్యాల శంకర్, వెంపటి శ్రీనివాస్, లింగాల యాదయ్య, చింత లక్ష్మణ్, చెరుకుపల్లి రామలింగం, మరిది శివకృష్ణ, మేకల రాజిరెడ్డి, ఏనాల అశోక్ రెడ్డి, దుబ్బాక శ్రీధర్, పనస వెంకన్న, కర్నాటి ఉపేందర్, మల్లెబోయిన సైదులు, దోసపాటి విష్ణు, మహేశ్వరం సతీష్, బోయపల్లి శ్రీను, కొరివి శంకర్, చింత సైదులు, అలీ పరమేశ్, ఎం.డి. వాజిద్, వడ్డేపల్లి నాగరాజు, ఎస్కే నిరంజన్, పుల్లెంల వెంకన్న, ఎస్కే జానీ, నడింపల్లి మహేష్, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, కోమటిరెడ్డి మాధవరెడ్డి, దామెర గోపాల్, నడింపల్లి శ్రవణ్, పాలకుర్తి రమేష్, ఎం.డి. నజీర్, బొడా రాకేష్, బొడా రావణ్, మహారాజ్, గొలుసుల హరీష్, గట్టిగుండ రామలింగం, చింత లక్ష్మణ్,మహేశ్వరం కృష్ణ, చెన్నారపు సత్తయ్య, బొబ్బలి మల్లేష్, బుర్రి ఎలేష్, లింగాల ముత్తయ్య, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవానికి ఇల్లు అందించడమే

# నా చిరకాల స్వప్నం : మంత్రి ఉత్తమ్

- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 2,160 ఇండ్లను ఒకే చోట నిర్మాణం
- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- రూ . 20 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, అంగన్ వాడి భవనం, కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లు, డ్రైన్స్ , వీధి లైట్లు, పిల్లల ఆట స్థలం, షాపింగ్ కాంప్లెక్స్, ఆర్చ్ లకు శంఖుస్థాపనలు
- రాష్ట్ర పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి





**హుజూర్ నగర్ జూలై 10 (ప్రజా జ్యోతి):**
రాష్ట్ర చరిత్రలో ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు అందిస్తున్నామని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హుజూర్నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల ప్లాట్ల మోడల్ కాలనీలో రూ.20 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, అంగన్ వాడి భవనం, కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లు, డ్రైన్స్ , వీధి లైట్లు, పిల్లల ఆట స్థలం, షాపింగ్ కాంప్లెక్స్, ఆర్చ్ లకు శంఖుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లులో పనిచేసే వారికి ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కెట్ రేటుకి కొనుగోలు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని కానీ రాష్ట్ర విభజన తర్వాత ఆనాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేసినదని, తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 సంవత్సరాల నా పట్టుదల , కృషి, ఆకాంక్షలతో తిరిగి పనులను ప్రారంభించి ప్రాజెక్టును పూర్తిచేసి పేద ప్రజలకు అందించడం నా చిరకాల స్వప్నం అని, దీనిని నా అదృష్టంగా భావిస్తున్నానని, రూ.75 కోట్లతో అంతర్గత రోడ్లు, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ కొరకు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించినట్లు వెల్లడించారు, ఈ రోజుమోడల్ కాలనీలో రూ.20 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, అంగన్ వాడి భవనం, కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లు, డ్రైన్స్ , వీధి లైట్లు, పిల్లల ఆట స్థలం, షాపింగ్ కాంప్లెక్స్, ఆర్చ్ లకు శంఖుస్థాపనలు చేసుకోవడం జరిగినదని. ఇందులో 10 కోట్లతో 32 వేల స్క్వేర్ ఫీట్ సైజ్ లో తెలంగాణ మోడల్ పబ్లిక్ బోర్డింగ్ స్కూల్ నిర్మాణం చేసుకోవడం జరుగుతుందని , ఇందులో 2,500 మంది హౌసింగ్ కాలనీ, హుజూర్నగర్ లోకల్ పేద విద్యార్థులు చదువుకోడానికి వీలుంటుందని పూర్తిగా ఇంగ్లీష్ మీడియం లోనే విద్యాభ్యాసం ఉంటుందని, మిగతా 10 కోట్లతో అంగన్ వాడి భవనం, కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లు, డ్రైన్స్ , వీధి లైట్లు, పిల్లల ఆట స్థలం, షాపింగ్ కాంప్లెక్స్, ఆర్చ్ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని మంత్రి అన్నారు. కాలనీలో ఇంకా గ్రీనరీ పెంచాలని అలాగే జిల్లాలోని హౌసింగ్ సిబ్బందితో ప్రతి ప్లాటు క్షుణ్ణంగా చెక్ చేసి, అన్ని పనులు పూర్తి అయినవో, ఇంకా ఏమైనా పెండింగ్లో ఉన్నాయో నివేదిక అందించాలని కలెక్టర్ కు సూచించారు. అలాగే ఒకే ఇంట్లో 18 సంవత్సరాలు నిండిన ఇద్దరు పిల్లలు ఉంటే వారికి అదనంగా ఇంకో ప్లాటు మంజూరు చేయాలని, బాత్రూం, టాయిలెట్స్ చిన్నవిగా ఉన్నందువలన ఎవరైనా అతిథులు వస్తే ఇబ్బందికరంగా ఉంటుంది కావున కాలనీలో బయట వైపు అదనంగా టాయిలెట్స్, బాత్రూమ్స్ మున్సిపాలిటీ వారితో నిర్మించి, వారికే మెయింటినెన్స్ అప్పగించాలని, ప్రతి హౌసింగ్ బ్లాక్ కి మూడు రంగులు స్పష్టంగా కనబడే విధంగా మరొక కోటింగ్ వేయించాలని, ఇందిరమ్మ హౌసింగ్ కాలనీలోకి ప్రవేశించటానికి ప్రస్తుతం ఒకే రోడ్డు ఉన్నదని అదనముగా మరొక రోడ్డును కూడ వేయించడం జరుగుతుందని, మోడల్ హౌసింగ్ కాలనీ అంటే మోడల్ గా క్వాలిటీ బ్రహ్మాండంగా ఉండాలని, అర్హులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని, అర్హత లేని వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇండ్లు మంజూరు చేయకూడదని ఎంపిక విషయంలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించిన తర్వాత జనాభాను బట్టి వార్డులుగా విభజించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మంత్రి మాట్లాడుతూ డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనలు, క్వాలిటీ కంట్రోల్ నిపుణుల సూచనల మేరకు వచ్చే వేసవి కాలంలో మరమ్మత్తులు చేసి అన్ని పనులు పూర్తయిన పిదప డ్యాం నింపి నీరు అందించటం జరుగుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత, డీఎస్ఓ మోహన్ బాబు, హార్టికల్చర్ అధికారి నాగయ్య, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

**బయ్యారం,జులై 10. ప్రజా జ్యోతి**
బయ్యారం మండలం ఇర్సులాపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను తహసీల్దార్ నాగరాజు ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి పాఠశాలలో జరుగుతున్న విద్యాబోధన, ఉపాధ్యాయుల బోధన విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయిపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ అమలు, వసతి గృహ నిర్వహణను పరిశీలించారు. స్టోర్‌రూమ్,వంటశాల,డైనింగ్ హాల్, డార్మిటరీలు, మరుగుదొడ్లు,తాగునీటి సౌకర్యాలు,పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశుభ్రత, నిర్వహణ,విద్యార్థుల సంక్షేమంపై సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది సమిష్టి కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బి.శోభన్ బాబు,ఉపాధ్యాయులు బి.హీరాసింగ్, బి. శ్రీనివాస్,డిప్యూటీ వార్డెన్ డి.ఎస్. వీరు,బి.రవి,కృష్ణవేణి, కాంతారావు, వెంకటేశ్వర్లు,అంజయ్య,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు కింద గంధంపల్లి గ్రామం ఎంపిక : తాసిల్దార్ నాగరాజు



బయ్యారం,,జులై 10. ప్రజా జ్యోతి
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని గంధంపల్లి రెవెన్యూ గ్రామంలో సుమారుగా 500 ఎకరాలు సాగు రైతులు ఉన్నట్లు తాహశీల్దార్ నాగరాజు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ రీ సర్వే పైలట్ ప్రాజెక్టు కింద గంధంపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. సాగు రైతులు భూ రీ సర్వే ను ప్రారంభించి అసలైన సాగుదారులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.శుక్రవారం గంధంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో సాగు రైతుల భూ రీ సర్వే పనులను ప్రారంభించారు.సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు, రైతు భరోసా పండించిన పంటకు బోనస్,ఇవ్వడం జరుగుతుందని,ధరణి స్థానంలో భూ ఆధార్ తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.దానిలో భాగంగా రైతు భూముల రీసర్వే పనులు ఉపయోగించుకోవాలని రైతులను కోరారు.రైతులందరూ ఒకరికొకరు సహకరించుకొని భూరి సర్వేలో గెట్టు తగాదాలు లేకుండా ముందస్తుగా సామరస్య వాతావరణంలో రెవెన్యూ అధికారులకు సహకరించి సర్వే పనులు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ శివయ్య,ఆర్ఐలు సందీప్,ఉపేందర్,జిపిఓ లు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలి..



**బయ్యారం,,జులై 10. ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాల్సిన అవసరంపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సహకార అధికారి ఎం.విజయకుమారి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశాల దృష్ట్యా రైతులు పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా పప్పుధాన్యాలు, కూరగాయల పంటలు,ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు.కొత్తపేట గ్రామ సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ రైతులకు సమయోచితంగా అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పెద్ద చెరువులో ప్రస్తుతం ఉన్న నీటి లభ్యత పరిస్థితులను రైతులకు వివరించి అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. రాజు,నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,వ్యవసాయ విస్తరణ అధికారులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.